## రచయిత ఆకునూరి మురళీకృష్ణ పరిచయం:


పేరు : ఆకునూరి మురళీకృష్ణ

ప్రస్తుత చిరునామా : 907, నాగార్జునా అపార్ట్ మెంట్స్, అశోక్ నగర్, కర్నూలు

ఫోన్ నెంబర్ : 98481 74957

ఈమెయిల్ : akunuri_murali@yahoo.co.in

స్వస్థలం : రాజమండ్రి

ఉద్యోగం : ఆంధ్రాబ్యాంకులో డిప్యూటీ మేనేజర్గా


ప్రచురితమైన కథల వివరాలు : ఆకునూరి మురళీకృష్ణ కథలు బాలజ్యోతి, బొమ్మరిల్లు మొదలుకొని స్వాతి, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఈనాడు, విపుల, నవ్య, రచన మొదలైన పత్రికలలో ఇప్పటి వరకూ సుమారు వంద వరకూ ప్రచురించబడ్డాయి.

బహుమతుల వివరాలు : చిన్నతనంలో బాలజ్యోతి పత్రికలో బొమ్మకు కథ పోటీనుంచి ప్రారంభమై, స్వాతి వారపత్రిక సరసమైన కథల పోటీలోనూ, హాస్యకథల పోటీలోనూ, ఆంధ్రభూమి వీక్లీ నిర్వహించిన కథల పోటీలో రెండు సార్లు, ఈనాడు ఆదివారం వారు నిర్వహించిన కథల పోటీలోనూ, విపుల ముప్ఫై సంవత్సరాల కథల పోటీ(2007)లోనూ, ఇటీవల(2009) సి.పి. బ్రౌన్, స్వాతి వారి సంక్రాంతి కథలపోటీలోనూ బహుమతులు పొందారు.

రాసిన మొదటి నవల 'నందనవనం' స్వాతి వీక్లీ పదహారువారాల నవలల పోటీలో బహుమతి పొంది 2008 లో సీరియల్గా వచ్చింది.

ఇతర వివరాలు : పుస్తకాలతో పాటూ సినిమాలని కూడా బాగా ఇష్టపడే ఇతను గతంలో 'మానస సరోవరం' అన్న టీవీ సింగిల్ ఎపిసోడ్లు (జెమినీ) రాసారు. తమ ఇంట్లో ఉపయోగించే చిన్న కెమేరాతో చిత్రీకరించిన మూడు నిమిషాల నిడివిగల షార్ట్ఫిల్మ్ 'ఎలోన్ ఎట్ హోమ్' రేపటి దర్శకులు అనే టీవీ కార్యక్రమం (2007లో మా టీవీ)లో ప్రదర్శించబడి టాప్ 20 స్థాయిలో ఎంపికయింది.

ఆశయం, నమ్మకం : తనకి ఆత్మ తృప్తినీ, ఇతరులకి ఆహ్లాదాన్నీ పంచి ఇచ్చే రచనా వ్యాసంగాన్ని ఆషామాషీగా కాకుండా, ఇష్టపడి, కష్టపడి చేయలన్నది ఆశయం. ఆశయ సాధనలో ఆత్మశోధన నిండి వుండడమన్నది రచయితలకి మాత్రమే లభించే అరుదైన వరం అన్నది నమ్మకం.

*